నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
28 ఫిబ్రవరి 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# నీట్ (యూజీ) 2024



మానవాళి మనుగడ ఉన్నంత వరకు క్రేజీ ఉన్న ప్రొఫెషన్లలో డాక్టర్ ప్రొఫెషన్ మొట్టమొదటి స్థానంలో ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల డ్రీమ్ డాక్టర్ కావడం. దీని కోసం ఏండ్ల తరబడి అహర్నిశలు శ్రమిస్తుంటారు. ఏటా దేశంలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా...

## నీట్-2024

- నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ -2024
- దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) 2019 నుంచి నిర్వహిస్తుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎమ్ఎస్, బీయూఎమ్ఎస్, బీహెచ్ఎమ్ఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇంగ్లిష్, హిందీ, తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు. పెన్ను, పేపర్ బేస్డ్ టెస్టు.
- **అర్హతలు:** ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ/ తత్సమాన కోర్సు

**నోట్:** ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- **వయస్సు:** 17 ఏండ్లు నిండి ఉండాలి, గరిష్ఠ వయోపరిమితి లేదు.
- **పరీక్ష విధానం:** పరీక్షలో మొత్తం నాలుగు సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఇస్తారు. అవి.. బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ.
- ప్రతి సబ్జెక్టుకు రెండు సెక్షన్లు ఉంటాయి. అవి సెక్షన్-ఎ, సెక్షన్-బి. సెక్షన్-ఎ 35 ప్రశ్నలు, సెక్షన్-బి 35 ప్రశ్నలు. సెక్షన్-బిలో ఇచ్చిన మొత్తం 15 ప్రశ్నల్లో ఏవైనా పది ప్రశ్నలను రాయాలి.
- మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు ఉంటాయి.
- ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు
- తప్పు జవాబును గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు
- పరీక్ష కాలవ్యవధి 3 గంటల 20 నిమిషాలు
- రాయాల్సిన ప్రశ్నల సంఖ్య 180. పరీక్షను మొత్తం 720 మార్కులకు నిర్వహిస్తారు.

## ప్రవేశ విధానం

- నీట్-2024లో వివిధ రకాల కోటాల ద్వారా వైద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.
- ఆల్ ఇండియా కోటా సీట్లు
- రాష్ట్ర ప్రభుత్వ కోటా సీట్లు
- సెంట్రల్ ఇన్‌స్టిట్యూషన్స్, యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ఎయిమ్స్, జిప్‌మర్ తదితర కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

## ముఖ్య తేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరి తేదీ:** మార్చి 9 (సాయంత్రం 5 గంటల వరకు)
- **పరీక్ష తేదీ:** మే 5
- **పరీక్ష సమయం:** మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల 20 నిమిషాల వరకు
- **పరీక్ష ఫలితాల వెల్లడి:** జూన్ 14
- **పరీక్ష ఫీజు:** జనరల్ కేటగిరీ అభ్యర్థులకు రూ.1,700, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ ఎన్‌సీఎల్ రూ.1,600, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, థర్డ్ జెండర్ అభ్యర్థులకు రూ.1,000.
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/ NEET



కేశవపంతుల వేంకటేశ్వర శర్మ